ఠంచన్‌గా పెంచిన పింఛన్

- కంగుతిన్న ప్రతిపక్షాలు
- తుస్సుమన్న విషప్రచారం
- పింఛన్ రూ.2,750 పెంపుతో లబ్ధిదారుల హర్షం
- పెంచిన పింఛన్ సొమ్ము జిల్లాలో పంపిణీ

పార్వతీపురం టౌన్:

అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరాలన్న లక్ష్యంతో వైఎస్సార్‌సీపీ సర్కారు పనిచేస్తోంది. అందుకోసం ఎటువంటి సిఫార్సులు, వివక్షకు తావు లేకుండా సంక్షేమ ఫలాలు అందజేస్తోంది. పథకల అమలుపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారు. ఇది మింగుడుపడని ప్రతిపక్షాలు ఏదో ఒక విషప్రచారం చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయి. ఏ ఆసరా లేని అభాగ్యులకు ప్రతి నెలా ఒకటవ తేదీన వేకువజామునే ఇంటికి వెళ్లి మరీ అందిస్తున్న వైఎస్సార్ పింఛన్ కానుకపైనా విషం కక్కుతున్నాయి. పింఛన్లు తొలగించారంటూ దుష్ప్రచారం చేస్తూ లబ్ధిదారుల్లో అపోహలు సృష్టించేందుకు శతవిధాలా యత్నిస్తున్నాయి. వాటన్నింటినీ తిప్పికొట్టేలా వైఎస్సార్ పింఛన్ కానుక పథకాన్ని ఇచ్చిన మాట ప్రకారం సర్కారు కొనసాగిస్తుండడంతో ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదు. అవ్వాతాతలతో పాటు ఏఆసరా లేని అభాగ్యులు మరింతమందికి లబ్ధి చేకూరాలన్న తలంపుతో పింఛన్ మొత్తం పెంపుతో పాటు లబ్ధిదారుల సంఖ్యనూ ప్రభుత్వం పెంచింది. గత నెలలో పార్వతీపురం మన్యం జిల్లా 1,37,128 మంది లబ్ధిదారులకు పింఛన్ అందించగా కొత్తగా 6,,090 మందికి పింఛన్ మంజూరు చేసి 1,43,128 మందికి ఆదివారం వలంటీర్లు, నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెంచిన రూ.2,750 చొప్పున అందజేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రభుత్వం ప్రజాదరణ పొందుతోందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రతి పక్షాలు బురద జల్లుతున్నాయని విమర్శించారు. ఇచ్చిన మాటప్రకారం అంచెలచెలుగా పింఛన్ పెంపు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్నారని పెంచిన పింఛన్ రూ.2,750ను అందుకుంటున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, మున్సిపల్ కమిషనర్ రామపప్పల నాయుడు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



పార్వతీపురం టౌన్: పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే జోగారావు



మక్కువ: పింఛన్ సొమ్ము అందిస్తున్న మావుడి రంగునాయుడు



సీతానగరం: పెదంకలాంలో పింఛన్ అందజేస్తున్న ఎంపీపీ బి.రమణమ్మ

బలిజిపేటలో..

బలిజిపేట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లే పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పెంచుతున్నారని ఎంపీపీ నాగమణి తెలిపారు. మండలంలోని పెదపెంకిలో పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ నాగమణి మాట్లాడుతూ అదనంగా పెంచిన దానితో కలిపి కొత్త పింఛన్ మొత్తాన్ని నాయకులు మండలంలో అన్ని గ్రామాలలో ఆదివారం పంపిణీ చేస్తున్నారన్నారు. ఇంతవరకు అందుకున్న మొత్తానికి అదనంగా రూ.250 పెంచి ఈ నెల నుంచి రూ.2,750 అందిస్తున్నామని ఈ సందర్భంగా లబ్ధిదారులకు తెలియజేశారు. చిలకలపల్లిలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్, పంచాయతీలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో జి.జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

సీతానగరంలో..

సీతానగరం: పింఛన్ల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణ నెలకొంది. పలుగ్రామాల్లో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల వలంటీర్లు పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ మేరకు ఎంపీపీ బి.రమణమ్మ పెదంకలాంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవడమే కాకుండా అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయడంతో గ్రామాల్లో అప్పుడే పండగ వాతావరణం వచ్చిందన్నారు. నోటీసులు వచ్చిన వారంతా అవసరమైన సమాచారాన్ని సచివాలయ ఉద్యోగులకు అందజేసి సహకరించాలని కోరారు. అలాగే లచ్చయ్యపేట, పణుకుపేట,గుచ్చిమి, పెదభోగిలి తదితర గ్రామాల్లో పింఛన్లను సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.



పార్వతీపురం టౌన్: పింఛన్ అందజేస్తున్న టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్

సాలూరులో..

సాలూరు: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్మును రూ.2500 నుంచి రూ.2750కి పెంచారు. ఈ నేపథ్యంలో పట్టణంలో, మండలంలో వలంటీర్లు ఆయా పింఛన్ లబ్ధిదారులకు పెంచిన మొత్తాన్ని అందజేశారు. తూర్పున సూర్యుడు ఉదయించకముందే లబ్ధిదారుల ఇళ్లకు చేరి పింఛన్‌దారుల చేతుల్లో నగదు పెట్టారు. స్థానిక సచివాలయ కన్వీనర్‌లు ఈ కార్యక్రమాల్లో పాల్గొని, ముఖ్యమంత్రి సందేశాన్ని లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మక్కువలో..

మక్కువ: ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి మన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని, ఇటువంటి నాయకుడిని ఇంతవరకు చూడలేదని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు అన్నారు. ప్రభుత్వం ఈఏడాది జనవరి 1వతేదీ నుంచి మరో రూ.250 పింఛన్ పెంచింది. గతంలో 2.500గా ఉన్న పింఛన్ సొమ్ము ఈనెల నుంచి రూ.2750కి పెరిగిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు ఏమి కావాలో గుర్తించి, ప్రజల అవసరాలను మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీరుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఒంటి రామలక్ష్మి, ఎంపీడీవో పి.దేవకుమార్, ఈవో శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



పార్వతీపురం టౌన్: పట్టణంలో అలజంగి శంకర్రావు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రాంబాబు



బలిజిపేట: పెదపెంకిలో లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న ఎంపీపీ నాగమణి



సాలూరు: రామాకాలనీలో పింఛన్ సొమ్ము అందిస్తున్న వలంటీరు

క్లుప్తంగా


వేడుకగా సుదర్శన హోమం



చిలకలపల్లిలో హోమం నిర్వహిస్తున్న రుత్వికులు

బలిజిపేట: మండలంలోని చిలకలపల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుడు రాంబాబు ఆధ్వర్యంలో సుదర్శన హోమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా పంచలోహ అలంకరణ సుదర్శన హోమాన్ని ఘనంగా చేశారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించి హోమాన్ని నిర్వహించినట్లు సింహాచలం దేవస్థానం ఆగమ అధ్యాపకుడు శ్రీమాన్ గుంటూరు జనార్దనాచార్యులు తెలిపారు. హోమం అనంతరం సహస్ర దీపారాధన భక్తులతో చేయించారు. ప్రజల దర్శనార్థం స్వామివారికి తిరువీధి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కె.రాంబాబు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

గోదాదేవికి వైభవంగా పూలంగి సేవ



పూజలందుకుంటున్న గోదాదేవి అమ్మవారు

సీతానగరం: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ఆలయ అర్చకుడు పి.శ్రీనివాసార్యులు ఆధ్వర్యంలో భక్తులు ఆదివారం పూలంగిసేవ చేశారు. దూర ప్రాంతాలనుంచి మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన భక్తులతో పాటు ధనుర్మాస మాలాధారులు పూలంగి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు దూరప్రాంతాలనుంచి వచ్చిన భక్తులకు నిర్వాహకులు ప్రసాద వితరణ చేశారు. సోమవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఉత్తర ద్వారం తెరుస్తామని అర్చకుడు శ్రీనివాసాచార్యులు తెలియ జేశారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని భక్తులంతా ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

బదిలీ అధికారులకు సత్కారం



డీటీ తాళపర్తి కిరీటిని సత్కరిస్తున్న తహసీల్దార్ ఎన్వీ రమణ, డీటీ షేక్ ఇబ్రహీం

సీతానగరం: తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా విధులు నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతిపై బదిలీ అయిన తాలపర్తి కిరీటి, సీనియర్ సహాయకుడిగా పదోన్నతిపై బదిలీ అయిన సీహెచ్ రాజేష్, రీసర్వే డీటీగా బాధ్యతలు చేపట్టిన చిట్టెమ్మను తహసీల్దార్ ఎన్వీరమణ ఆధ్వర్యంలో అధికార సిబ్బంది ఆదివారం సత్కరించారు. ఈ మేరకు తహసీల్దార్ ఎన్వీ రమణ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు పదోన్నతులు అనివార్యమే అయినా విధి నిర్వహణలో వారు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలోడిప్యూటీ తహసీల్దార్ షేక్ ఇబ్రహీం, ఆర్ఐ, వీఆర్వోల సంఘం నాయకులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్ఏలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

భామిని: మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు ఆదివారం సమావేశమై వివిధ సమస్యలపై చర్చించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తోందని, కార్మికుల సంక్షేమంపై నిర్లక్ష్యం వహిస్తోందని కార్మికుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు మంతెన అప్పలరాజు ఆరోపించారు. అన్ని రంగాలకు సంక్షేమ పథకాలు మంజూరు చేసిన ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను పట్టించుకోలేదని సీపీఎం మండల కార్యదర్శి గొర్లె జగన్నాయకులు విమర్శించారు. రాష్ట్ర ప్రగతికి శ్రమిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఆదుకోవాలని సీఐటీయూ నాయకుడు జి.ప్రసాదరావు డిమాండ్ చేశారు. మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు భీమసింగి రామారావు, రీసు గజపతిరావు, సభ్యులు పాల్గొన్నారు.

భక్తి,శ్రద్ధలతో పూలంగి సేవ

బొబ్బిలి:

పట్టణంలోని వెలమవారి వీధిలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం పూలంగి సేవ నిర్వహించారు. ధర్మకర్త మరిపి తిరుపతిరావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. అలాగే పూల్‌బాగ్‌లోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధర్మకర్త గెంబలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తులాభారం చేపట్టారు.

జిల్లా వ్యాప్తంగా కొత్త ఉత్సాహం

- ఘనంగా ఆంగ్ల సంవత్సర వేడుకలు

పార్వతీపురం టౌన్: 2023 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా, ఉత్సాహంగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా వార్డులు, గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బలిజిపేట: మండలంలోని వాడవాడలా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి వివిధ గ్రామాలలో యువకులు, పెద్దలు, చిన్నారులు ఎంతో సంతోషంగా గడిపారు. మహిళలు ఇళ్ల వద్ద రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. అర్ధరాత్రి 12గంటల సమయంలో కేక్‌లు కట్‌చేయడం, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుని సంతోషంగా గడిపారు. ఆదివారం వివిధ శాఖల అధికారులను సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా తహసీల్దార్ సన్యాసి శర్మకు సిబ్బంది బొకేలు అందించి అభినందనలు తెలిపారు.

సీతానగరంలో...

సీతానగరం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల ప్రజలు, ఉద్యోగులంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎంపీపీ బి.రమణమ్మ ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎంపీపీ రమణమ్మను ఎంపీడీఓ కార్యాలయ అధికార సిబ్బంది, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు కలిసి పూల మాలలు, బొకేలు, జ్ఞాపికలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యుడు ఎం.బాబ్జీ, ఎంపీడీఓ బి.కృష్ణమహేష్‌రెడ్డి, మండల పరిషత్ ఏఓ ఎంఎల్ఎన్ ప్రసాద్‌లకు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ నాగలక్ష్మి, ఈసీ కృష్ణ, సిబ్బంది, పీఆర్‌టీయూ, ఏపీటీఎఫ్, యూటీఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధి హామీ టెక్నికల్ సహాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పార్టీలో వివిధ పదవుల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

మక్కువలో..

మక్కువ: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ మర్రి పారమ్మ, జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, డీసీసీబీ డైరెక్టర్ మావుడి తిరుపతినాయుడులను అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి, పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ ఏడాదంతా మండల



పార్వతీపురం టౌన్:మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే జోగారావు



పార్వతీపురం టౌన్: ఎమ్మెల్యే జోగారావుకు కేక్ తినిపిస్తున్న పోలీసు సిబ్బంది.



పార్వతీపురం టౌన్:ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఈజీ ఎస్‌డీవీ రమణ



పార్వతీపురం టౌన్: డ్వామా పీడీకి శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది



ఎంపీడీఓ కృష్ణమహేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉపాధి హామీ అధికార సిబ్బంది



బలిజిపేట: తహసీల్దార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, సిబ్బంది



ఎంపీపీ బి.రమణమ్మకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు



మక్కువ: జెడ్పీటీసీ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సచివాలయం ఉద్యోగులు

రాజన్నదొరకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

పాచిపెంట: ఉపముఖ్యమంత్రి, గిరిజనసంక్షేమ శాఖామంత్రి పీడిక రాజన్నదొరకు పట్టణంలోని ఆయన గృహంలో పాచిపెంట ఎంపీపీ బద్నాన ప్రమీల, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పాచిపెంట వీరంనాయుడు తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపీపీకి ఆమె కార్యాలయంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయగా, ఈ ఏడాదీ అందరికీ మంచి జరగాలని ఎంపీపీ ఆకాంక్షించారు.



పాచిపెంట: ఉపముఖ్యమంత్రి రాజన్నదొరకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ బద్నాన ప్రమీల, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి

పేదలకు బియ్యం పంపిణీ

సాలూరు: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో సాలూరు రామానుజన్ గణితక్లబ్ వ్యవస్థాపకుడు రంభ రజనీకాంత్, సత్యసాయికళాశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఉపముఖ్యమంత్రి, గిరిజనసంక్షేమశాఖామంత్రి పీడిక రాజన్నదొర చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సభ్యులు సత్యనారాయణ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు బియ్యం అందిస్తున్న ఉపముఖ్యమంత్రి, గిరిజనసంక్షేమ శాఖామంత్రి పీడిక రాజన్నదొర

ఇళ్ల స్థలాలు త్వరగా అప్పగించండి

సాలూరు: పట్టణంలోని పలువురు అర్హులకు ఇంకా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాల్సిన నేపథ్యంలో వారికి ఇళ్లస్థలాలు అందించే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి, గిరిజనసంక్షేమ శాఖామంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని తన గృహానికి వచ్చిన డీఆర్‌ఓ వెంకటరావు, ఆర్‌డీఓ హేమలతలతో రాజన్నదొర మాట్లాడారు. ఇళ్ల స్థలాల మంజూరు కోసం ఇటీవల నెలిపర్తి సమీపంలో చూసిన స్థలం కొనుగోలుకు సంబంధించి చర్చించారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలు పరిష్కరించి, త్వరితగతిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందించాలని స్పష్టం చేశారు.



ఉపముఖ్యమంత్రి రాజన్నదొరతో మాట్లాడుతున్న డీఆర్‌ఓ వెంకటరావు, ఆర్‌డీఓ హేమలత

రైతు సమస్యలు పరిష్కరించాలి

భామిని: ధాన్యం కొనుగోలు, తరలింపులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు సబ్‌కలెక్టర్ నూరల్ కమర్‌కు ఫిర్యాదు చేశారు. కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఆదివారం సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన వారు రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ధాన్యం తూకంలో అదనంగా 4 కేజీలు వేస్తున్నారని, మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్‌లోడ్ చేయడం లేదని పార్టీ మండల అధ్యక్షుడు తోట సింహాచలం, ఎంపీటీసీ టింగ అన్నాజీరావు, వైస్ ఎంపీపీ బోనగడ్డి ధర్మారావు ఫిర్యాదు చేశారు. మండలంలోని మిగతా రైస్ మిల్లలకు బ్యాంక్ గ్యారెంటీలు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకుంటే ఇతర ప్రాంతాలకు ధాన్యం తరలించే అవకాశం ఉండదని వివరించారు. స్థానిక రైస్ మిల్లులకే మండలంలోని రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షుడు పాశర్ల రామారావు, పార్టీ నాయకులు పిరపక శ్రీను, గేదెల మోహన్ ఉన్నారు.



సబ్‌కలెక్టర్ నూరల్ కమర్‌కు సమస్యలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఫార్మా మోడల్‌లో కూరగాయల సాగు


రేగిడి: మండలంలోని ఉంగరాడ యూనిట్ గుళ్లపాడు క్లస్టర్ పరిధిలోని చాటాయవలస గ్రామంలో భవానీ స్వయంసహాయక సంఘం సభ్యులకు సంబంధించిన పది సెంట్ల భూమిలో కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. గ్రామంలో రైతులు ఫార్మా మోడల్ ద్వారా కూరగాయలను సాగు చేసేందుకు ముందుకొచ్చారు. ఆదివారం ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనీ సీహెచ్ శారద, ఎల్2 పార్వతమ్మ, గౌరీశ్వరరావు, ఐసీఆర్‌పీలు పైల తవిటినాయుడు, కూనుబిల్లి రమణ ఆధ్వర్యంలో కూరగాయలు సాగు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. 365 రోజులూ ఆకు కూరలు, తీగజాతి, మొక్కజాతి కూరగాయలను నిరంతరాయంగా పండించుకోవచ్చన్నారు. ప్రకృతి సేద్యం ద్వారా ఈ పంటలను సాగు చేసుకుంటే రైతులకు నిత్యం రాబడి ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో సురేష్, రవి, గోవింద్, అప్పలనాయుడు, సర్పంచ్ కరణం గోవిందరావు, రైతులు పాల్గొన్నారు.



రేగిడి: చాటాయవలసలో ఫార్మా మోడల్ విధానంలో కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయం సిబ్బంది

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

రేగిడి: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై ఇ.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చిన్నశిర్లాం, లింగాలవలస, బూరాడ జంక్షన్ తదితర కూడళ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఆదివారం ఏర్పాటు చేశారు. వాహన చోదకులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, పరిమితికి మించిన వేగంతో ప్రయాణించొద్దని, డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడొద్దని, మద్యం తాగి వాహనాలు నడపొద్దని కోరారు. నిబంధనలు అతిక్రమించేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే గ్రామాల్లోకి వచ్చి బంగారానికి మెరుగులు పెడతాం, లోన్ యాప్‌ల ద్వారా రుణాలు ఇస్తామని చెబితే నమ్మి మోసపోవద్దన్నారు.



బూరాడ జంక్షన్ వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయిస్తున్న ఎస్ఐ, సిబ్బంది